వరినాట్లు వేసిన మోడల్ స్కూల్ విద్యార్థులు

మేడిపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థినులు ఓ రైతు పొలంలో దిగి నాట్లు వేశారు. ఈ సందర్భంగా వరి పంట సాగు, దిగుబడి గురించి విద్యార్థులకు అధ్యాపకులు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిరికొండ రాజేందర్, ఉపాధ్యాయుడు మత్తె మనోజ్, విద్యార్థులు పాల్గొన్నారు. – మేడిపల్లి, జనవరి 9

బొమ్మెన జడ్పీ హైస్కూల్ విద్యార్థుల వన భోజనాలు

బొమ్మెన జడ్పీ హైస్కూల్ విద్యార్థులు మంగళవారం వన భోజనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఆనందంగా గడిపారు. ఉత్సాహంగా డ్యాన్స్ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఆనందరావు, ప్రధానోపాధ్యాయుడు మధుకుమార్, ఉపాధ్యాయులు గంగాధర్, సయ్యద్, ఖలీద్ పాషా, శ్రీధర్, రాజేశ్, శ్రీనివాస్, సవిత, విద్యార్థులు పాల్గొన్నారు. – కథలాపూర్, జనవరి 9

ఎన్క్యూఏఎస్‌కు పెగడపల్లి పీహెచ్‌సీ ఎంపిక

పెగడపల్లి ఆరోగ్య కేంద్రం వద్ద జాతీయ పరిశీలన బృందం (ఫైల్)

పెగడపల్లి, జనవరి 9: మండల కేంద్రంలోని పీహెచ్ సీ నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ సర్టిఫికేషన్ (ఎన్క్యూఏఎస్)కు ఎంపికైనట్లు వైద్యాధికారి నరేశ్ వెల్లడించారు. ఆగస్టులో కేంద్రం బృంద సభ్యులు పీహెచ్‌సీని సందర్శించి వైద్య సేవలను పరిశీలించి పీహెచ్‌సీని ఎన్ క్యూఏఎస్‌కు ఎంపిక చేసినట్లు వివరించారు. దీనికి కృషి చేసిన జిల్లా వైద్యాధికారి పుష్పాల శ్రీధర్, సహకరించిన పీహెచ్‌సీ సిబ్బందికి వైద్యాధికారి కృతజ్ఞతలు తెలిపారు.

మెట్‌పల్లి : పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

టైర్ పేలి పెట్రో ట్యాంకర్ బోల్తా

ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పరిశీలన

మెట్‌పల్లి, జనవరి 9: మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపేట హెచ్‌పీ పెట్రోల్ బంకు సమీపంలో 63వ జాతీయ రహదారిపై అదుపు తప్పి బోల్తాపడి మంటలు అంటుకున్న డీజిల్ ట్యాంకర్‌ను మంగళవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరు, మంటలు ఆర్పేందుకు చేపడుతున్న చర్యలను స్థానిక అగ్నిమాపక అధికారి వివరించారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ మారు సాయిరెడ్డి, మేడిపల్లి సర్పంచ్ పీసు తిరుపతిరెడ్డి, డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య ఉన్నారు.

చివరి ఆయకట్టుకూ నీరందిస్తాం

- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్
- బోలిచెరువు కాల్వ పరిశీలన..

ధర్మపురి, జనవరి 9: చివరి ఆయకట్టు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వవిప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కమలాపూర్ శివారులో గల బోలిచెరువు–బంధంమాటు 1 ఎల్ కాల్వను తిమ్మాపూర్ వద్ద నీటి పారుదలశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కాల్వపూడికతో పాటు పిచ్చిమొక్కలు అధికమై బోలిచెరువు చివరి ఆయకట్టుకు సరిగా నీరందడం లేదని రైతులు ఎమ్మెల్యేకు విన్నవించిన నేపథ్యంలో విప్ కాల్వను పరిశీలించి ఎక్స్‌కవేటర్ సహాయంతో పిచ్చి మొక్కల తొలగింపు, పూడికతీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులతో విప్ మాట్లాడుతూ..

తిమ్మాపూర్ వద్ద కాలువను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

బోలిచెరువు నుంచి కాల్వ ద్వారా చివరి ఆయకట్టుకు సరిపడా నీరందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాల్వలో పెరిగిన పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించేదాక అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఈ సందర్భంగా ఆదేశించారు. సమస్య ఏదైనా రైతులు తన దృష్టికి తీసుకురావాలని విప్ సూచించారు. ఇక్కడ నాయకులు వేముల రాజేశ్, సింహరాజు ప్రసాద్, రఫీయొద్దీన్, హరీశ్, వైకుంఠం, పోచమల్లు, సంతోష్, ప్రకాశ్ ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి విప్ అడ్లూరి లేఖ

నియోజకవర్గ పరిధిలోని ఎస్సారెస్పీ కాల్వల చివరి ఆయకట్టు వరకూ నీరందించి రైతులను ఆదుకోవాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ మంగళవారం లేఖ రాశారు. ధర్మపురి ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నియోజకవర్గంలో పర్యటించిన సందర్భంలో పలు గ్రామాల్లో రైతులు సాగు నీటి ఇబ్బందుల గురించి తన దృష్టికి తీసుకువచ్చారని, నియోజకవర్గ పరిధిలోని ఎస్సారెస్పీ కాల్వలు డీ–53, డీ–64, డీ–83, 83/ఏ, 83/బీ, డీ–63, డీ–65, డీ–67 కాల్వల ద్వారా చివరి ఆయకట్టు వరకు సరిగా నీరందడం లేదని రైతులు వాపోయారని పేర్కొన్నారు. ఈ కాల్వ ద్వారా సాగుకు సరిపడా నీరందించేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ లేఖలో పేర్కొన్నారు.

నేడు కొండగట్టు అంజన్న ఆలయ హుండీ లెక్కింపు

మల్యాల, జనవరి 9: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధానంలోని హుండీలు, అనుబంధ ఆలయాల్లోని హుండీలను బుధవారం లెక్కించనున్నట్లు ఆలయ ఈవో టంకశాల వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ ప్రాకార మండపంలో లెక్కింపు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు నిర్మాణం చేపట్టాలని వినతి

మేడిపల్లి, జనవరి 9: శివరాత్రి పండుగను పురస్కరించుకొని వేముల వాడలో శ్రీ రాజరాజేశ్వరస్వామి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం భీమారం మండలం మోత్కురావుపేట గ్రామం నుంచి చందుర్తి మండల కేంద్రానికి గల తాత్కాలిక రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు మోత్కురావుపేట సర్పంచ్ దుంపేట లక్ష్మీనర్సయ్య వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నీరటి మల్లేశం, దాసరి గణేశ్, తోకల నర్సయ్య, నాయకుడు ప్యాట నరహరి పాల్గొన్నారు.

గోదారంగనాథుల కల్యాణం

మేడిపల్లి, జనవరి 9: భీమారం మండలం గోవిందారం గ్రామంలోని శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గోదాదేవీ రంగనాథ స్వామి కల్యాణం కనులపండువగా జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ కరండ్ల మధుకర్, ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమ, ప్రభాకర్, మాజీ సర్పంచ్ నర్సయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

మల్లాపూర్, జనవరి 9: గొర్రెపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సహకారంతో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని లయన్స్‌క్లబ్ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ ప్రారంభించారు. ఇక్కడ సర్పంచ్ కొంపల్లి సరోజ, ఉప సర్పంచ్ గంగనర్సయ్య, అధ్యక్షుడు సంజీవ్, కార్యదర్శి రాజారెడ్డి, కోశాధికారి జైపాల్‌రెడ్డి, సభ్యులు రాజారం, రాజేందర్, రాజేశ్వర్, రమే శ్, సతీశ్, రాజు, చిన్నారెడ్డితోపాటు పలువురున్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

మెట్‌పల్లి, జనవరి 9: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్స్ సంబురాల పోస్టర్లను మెట్‌పల్లి సీఐ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా మంగళవారం ఆవిష్కరించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు తులసి ఆగమయ్య, ప్రధానోపాధ్యాయులు రవీందర్, చంద్రశేఖర్, నాగన్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

రాయికల్, జనవరి 9: భూపతిపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పని చేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కామని లక్ష్మణ్, వేముగంటి గిరిధర్‌ను గ్రామ నాయకులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, విద్యార్థులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇక్కడ హెచ్ ఎం వెంకట రమణి, సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ రాజేంద్రప్రసాద్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రవాస భారతీయుల దినోత్సవం

జగిత్యాల రూరల్, జనవరి 9: మోతె గ్రామంలో రోటరీ, ఆపీ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రవాస భారతీయుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆపి సంస్థ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ జగన్ ఐల్నేనిని సన్మానించారు. కార్యక్రమంలో మంచాల కృష్ణ, సిరిసిల్ల శ్రీనివాస్, టీవీ సూర్యం, కొత్త ప్రతాప్, ఎన్ రాజు, సురేందర్ రావు పాల్గొన్నారు.

మానసలో 'సాత్విక్ ఆహార్'

జగిత్యాల, జనవరి 9: జిల్లా కేంద్రంలోని మానస ఎక్స్‌లెన్స్‌లో మంగళవారం సాత్విక్ ఆహార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యోగ ఆరోగ్య సూచనలు, ప్రకృతిలో లభించే దాదాపు 55 రకాల ఔషధ మొక్కలు, 22 రకాల సుగంధ ద్రవ్యాలు, వాటి విలువలు, ఉపయోగాల గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రజితారావు, డైరెక్టర్లు శ్రీధర్ రావు, హరి చరణ్ రావు, మౌనికరావు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

కొడిమ్యాల, జనవరి 9: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులకు గ్రామానికి చెందిన వేముల ప్రసాద్–సరస్వతి దంపతులు రూ.25,116 నగదును మంగళవారం అందజేశారు. ఇక్కడ పూజారి నాగరాజు రమేశ్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

స్కూల్‌కాంప్లెక్స్ సమావేశం

మల్లాపూర్, జనవరి 9: చిట్టాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక ఉపాధ్యాయులతో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇక్కడ ఆర్పీలు మహేశ్, రాజేశ్, చిరంజీవి, సీఆర్‌పీ విజయ ప్రసాద్, ఉపాధ్యాయులు ఉన్నారు.

కిక్ బాక్సింగ్ సామగ్రి అందజేత

సారంగాపూర్, జనవరి 9: మండల కేంద్రంలోని కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాలలోని బాలికలకు మంగళవారం జగిత్యాలకు చెందిన డాక్టర్ మోర సుమన్‌కుమార్ కిక్ బాక్సింగ్‌కు సంబంధించిన వస్తువులను అందజేశారు. ఇక్కడ డాక్టర్ రోజ ఎస్ఐ తిరుపతి, కోచ్ రామాంజనేయులు, ఎస్వో ప్రియదర్శిని, పీఈటీ వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మల్యాలలో క్రికెట్ కిట్..

మల్యాల, జనవరి 9: మండల కేంద్రానికి చెందిన దొంతరవేణి శేఖర్ అనే యువకుడు అంబేద్కర్ యూత్ సభ్యులకు అవసరమైన క్రికెట్ క్రీడా సామగ్రిని మంగళవారం అందజేశాడు. కార్యక్రమంలో యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయం

ధర్మపురి, జనవరి 9: రైతు సంక్షేమమే సహకార సంఘాల ధ్యేయమని డీసీఎమ్మెస్ చైర్మన్ డాక్టర్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ధర్మపురి సహకార సంఘ పరిధిలోని పలువురు రైతులకు బావి తవ్వకాలు, పైప్‌లైన్ నిర్మాణాల కోసం రూ.4 లక్షల విలువ గల రుణాలకు సంబంధించిన చెక్కులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ లక్ష్మి, డీసీఎమ్మెస్ మేనేజర్ వెంకటేశ్వర్‌రావు, పీఏసీఎస్ సీఈవో అయ్యోరి రాజేశ్, సిబ్బంది ఉన్నారు.

ఫ్రెండ్‌ను ఫ్లయిట్ ఎక్కించి వస్తూ..

- డివైడర్‌ను ఢీకొట్టిన కారు
- సిద్దిపేట జిల్లా బెజ్జంకి క్రాసింగ్ వద్ద జరిగిన ఘటనలో జిల్లాకు చెందిన ఒకరి మృతి

జగిత్యాల కలెక్టరేట్: గల్ఫ్ వెళ్తున్న ఫ్రెండ్‌ను హైదరాబాద్‌లోని ఎయిర్‌పోర్ట్‌లో ఫ్లయిట్ ఎక్కించివస్తూ జగిత్యాలకు చెందిన ముగ్గురు స్నేహితులు రోడ్డు ప్రమాదం బారిన పడి, అందులో ఒకరు మృతిచెందిన సంఘటన సిద్దిపేట జిల్లా బెజ్జంకి క్రాసింగ్‌వద్ద జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల పట్టణం ఇస్లాంపూర్‌కు చెందిన ఖలీమ్ ఉపాధి నిమిత్తం గల్ఫ్ వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. మంగళవారం వెళ్లాల్సి ఉండగా, ఖలీమ్‌ను సాగనంపేందుకు జగిత్యాలకు చెందిన అతని స్నేహితులు అస్లాంతో పాటు మరో ఇద్దరు కలిసి హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ విమానాశ్రయానికి కారులో వెళ్లారు. మిత్రుడికి సెండ్ ఆఫ్ ఇచ్చి కారులో జగిత్యాలకు తిరుగుపయనమయ్యారు. అయితే మార్గమధ్యంలో సిద్దిపేట బెజ్జంకి క్రాస్ రోడ్డు సమీపంలో వీరు ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టగా, అస్లాం అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి గాయాలు కాగా, చికిత్స కోసం స్థానికులు దవాఖానకు తరలించారు. కాగా, అస్లాం మృతితో జగిత్యాలలో విషాదచాయలు అలుముకున్నాయి.

శుద్ధ జలకేంద్రం ప్రారంభం

జగిత్యాల, జనవరి 9: జిల్లా కేంద్రంలో శివవీధి ఆర్య వైశ్యసేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రాన్ని జగిత్యాల మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ఆ సంఘం నాయకులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షుడు ఊటూరి శ్రీనాథ్, కౌన్సిలర్లు కప్పల శ్రీకాంత్, బొడ్ల జగదీశ్వర్, సంఘం అధ్యక్షుడు ఊటూరి మహేశ్, గౌరవ సలహాదారు బాశెట్టి జ్ఞాన ప్రకాశ్, ప్రధాన కార్యదర్శి సామ సునీల్ కుమార్, ట్రెజరరీ శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా తిరుప్పావడ సేవ

కోరుట్ల, జనవరి 9: పట్టణంలోని పురాతన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ధనుర్మాసోత్సవాల్లో భాగంగా తిరుప్పావడ సేవ (అన్న కుటోత్సవం) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకుడు భీర్నంది నర్సింహాచార్యులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య, అండాళ్‌గోష్టి, వేంకటేశ్వర భక్త బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బధిరుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రావణ్

జగిత్యాల రూరల్, జనవరి 9: బధిరుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అంకతి శ్రావణ్ ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో తెలంగాణ బధిరుల సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికలను నిర్వహించారు. ఇందులో కల్లెడ గ్రామానికి చెందిన బధిరుడు అంకతి శ్రావణ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. శ్రావణ్‌ను పలువురు అభినందించారు.

వెల్గటూర్ ఎంపీపీపై వీగిన అవిశ్వాసం

వెల్గటూర్, జనవరి 9: వెల్గటూర్ ఎంపీపీ కునమల్ల లక్ష్మి, వైస్ ఎంపీపీ ముస్కు కవితపై కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. ఉదయం పది గంటల నుంచి ఉత్కంఠ నెలకొనగా ఎంపీటీసీలు హాజరుకాకపోవడంతో అవిశ్వాసం వీగిపోయినట్లు ఆర్డీవో నర్సింహమూర్తి ప్రకటించారు. గత డిసెంబర్ 11న కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు, స్వతంత్రులుగా గెలుపొందిన వారు మొత్తం 10 మంది సభ్యుల మద్దతుతో అవిశ్వాసం ప్రవేశ పెట్టాలని జగిత్యాల ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. కాగా సభ్యులందరికీ జనవరి 9న హాజరై అవిశ్వాసం నిరూపించుకోవాలని నోటీసులు ఇచ్చారు. దీంతో మంగళవారం నిర్దేశిత సమయానికి ఎంపీటీసీలు హాజరు కాకపోవడంతో ఆర్డీవో నర్సింహమూర్తి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఎంపీపీ, వైస్ ఎంపీపీపై అవిశ్వాసం వీగినట్లు ప్రకటించారు. ఇక్కడ వెల్గటూర్, ఎండపల్లి తహసీల్దార్లు శేఖర్, ఉదయ్, ఎంపీడీవో ఆకుల సంజీవరావు ఉన్నారు.

కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసిన ఎంపీపీ కునమల్ల లక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు

వెల్గటూర్, జనవరి 9: వెల్గటూర్ ఎంపీపీ కునమల్ల లక్ష్మిపై పెట్టిన అవిశ్వాస తీర్మానం 1/3వ వంతు ఎంపీటీసీలు హాజరు కాకపోవడంతో మంగళవారం వీగిపోయింది. ఈ సందర్భంగా వెల్గటూర్ ఎంపీపీ లక్ష్మి, బీఆర్ఎస్ పార్టీ ఎంపీటీసీలు కరీంనగర్‌లో కొప్పులను తన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పోడేటి సతీశ్, గాజుల మల్లేశం, పెద్దూరి హారిక–భరత్‌కుమార్, మూగల రాజేశ్వరి–సత్యం, లక్కాకుల రాణి–శ్రీనివాస్, నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి, పొనుగోటి రామ్మోహన్‌రావు, గూడ రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సింహాచలం జగన్, మారం జలేందర్‌రెడ్డి, పోడేటి రవిగౌడ్, మారం జగన్మోహన్‌రెడ్డి, చొప్పదండి బుచ్చిలింగం, కిశోర్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల డాటా ఎంట్రీ 68 శాతం పూర్తి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర

జగిత్యాల రూరల్, జనవరి 9: జిల్లాలో ప్రజాపాలన దరఖాస్తులు 68 శాతం డాటా ఎంట్రీ పూర్తయిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. మంగళవారం మండల, డివిజన్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాటాఎంట్రీ పకడ్బందీగా తప్పులు లేకుండా చేయాలన్నారు. సూపర్ వైజింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 3,32,601 దరఖాస్తులకు మంగళవారం సాయంత్రం వరకు 2,24,896 డాటా ఎంట్రీ చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఆర్డీవోలు నర్సింహమూర్తి, రాజేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపాల్ కమిషనర్లు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ బీఎస్ లత

జగిత్యాల రూరల్, జనవరి 9: అర్హులందరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ బీఎస్ లత అన్నారు. మంగళవారం వివిధ శాఖల అధికారులు, విద్యా సంస్థల అధిపతులతో ఓటర్ నమోదు కార్యక్రమం, లిటరసీ క్లబ్బుల నిర్వహణ తదితర అంశాలపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వీఫ్ నోడర్ అధికారి లక్ష్మీనారాయణ, వివిధ శాఖల అధికారులు, కళాశాలల అధ్యాపకులు, ప్రొఫెషనల్ కళాశాల యాజమాన్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయంలో భక్తుల రద్దీ

కొండగట్టు అంజన్న ఆలయ ప్రాంగణంలో భక్తుల రద్దీ

మల్యాల, జనవరి 9: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో మంగళవారం భక్తుల రద్దీ నెలకొంది. మంగళవారం వేకువజాము నుంచే భక్తులు క్యూలో వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాసశర్మ, సునీల్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు లక్ష్మారెడ్డి, సంపత్, పోలీస్‌శాఖ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

మారుతీనగర్, జనవరి 9: పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరాలయం, శ్రీ కోదండరామాలయం, శ్రీ చెన్నకేశవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. ఆయా ఆలయాల్లో మంగళవారం సామూహిక పారాయణం, సంకీర్తనలు చేపట్టారు. అదే విధంగా మెట్‌పల్లి మండలంలోని సత్తక్కపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనర్సింహస్వామి జాతరను పురస్కరించుకొని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల స్వామివారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమాల్లో వేదపండితులు రాఘవాచారి, వెంకటాచారి, రమాకాంతాచారి, శ్రీమన్నారయణ భక్తులు తిరునగరి శ్రీనివాస్‌స్వామి, గొరిట్యాల శ్రీనివాస్, రవి, నర్సింహాచారి, శెట్టి, విష్ణు, శంకర్, లక్ష్మీనారాయణ స్వామి, కృష్ణవేణి, నీరజ, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీమల్లికార్జున్‌స్వామి జాతర

- పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనర్సింహారావు



కాచారంలో శ్రీమల్లికార్జునస్వామికి పూజలు చేస్తున్న చల్మెడ లక్ష్మీనర్సింహారావు

మేడిపల్లి, జనవరి 9: కాచారం గ్రామంలో శ్రీమల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం బీఆర్ఎస్ నాయకుడు చల్మెడ లక్ష్మీనర్సింహారావు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్ రావు, సర్పంచులు చిట్యాల సురేశ్, కాచర్ల సురేశ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొప్పెర లింగారెడ్డి, ఉప సర్పంచ్ సాయికృష్ణ, నాయకులు కొప్పెర జలంధర్‌రెడ్డి, అంకం విజయ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కిసాన్ మేళా

జగిత్యాల టౌన్, జనవరి 9: పొలాస వ్యవసాయ పరిశోధనా స్థానంలో ఉత్తర తెలంగాణ మండలం రైతులు–శాస్త్రవేత్తలతో చర్చా గోష్ఠి నిర్వహిస్తున్నట్లు పరిశోధనా స్థానం సహ సంచాలకుడు డాక్టర్ జీ శ్రీనివాస్ తెలిపారు. పరిశోధనా స్థానంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బుధవారం జరిగే కిసాన్ మేళాలో అఖిల భారత వ్యవసాయ నూనె గింజల పరిశోధనకు సంబంధించిన దర్శకుడు ఆర్‌కే మతూర్, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా శాస్త్రవేత్తలు పాల్గొంటారని చెప్పారు.

కొనసాగుతున్న అక్షింతల పంపిణీ

జగిత్యాల, జనవరి 9: అయోధ్య నుంచి వచ్చిన రాములోరి అక్షింతలను ట్రస్ట్ సభ్యులు ఇంటింటికీ చేరవేస్తున్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత దంపతులు అయోధ్య రాముల వారి అక్షింతలను అందుకున్నారు.

వేతనాల కోసం కార్మికుల ఆందోళన

మెట్‌పల్లి/కోరుట్ల, జనవరి 9: మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట పారిశుధ్య కార్మికులు మంగళవారం ఉదయం ఆందోళనకు దిగారు. రెండు నెలలుగా వేతనాలు, నాలుగు నెలల నుంచి పీఆర్సీ బకాయిలు చెల్లించడం లేదంటూ కార్యాలయం గేటు ఎదుట బైఠాయించారు. కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్‌కు పారిశుధ్య కార్మికులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. కోరుట్లలో కార్మికులు రాజ్‌కుమార్, రాజేశ్, హరీశ్, నర్సయ్య, రమేశ్, గంగ నర్సయ్య, రాజయ్య, భగవాన్, మహేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

బిల్డింగ్ అమ్మబడును

★కరీంనగర్‌లోని కొత్త యాస్వాడ హరిహర రోడ్ నెంబర్.2 గ్రౌండ్ ఫ్లోర్ ఓపెన్ ఫస్ట్ ఫ్లోర్ 2BHK ఉత్తరం ఫేసింగ్. 30 ఫీట్ రోడ్డు. గల బిల్డింగ్ అమ్మబడును. సంప్ర॥ సెల్: 9848034203.
NTK-317328

CHANGE OF NAME

★I, POTU PRASAD S/o. LINGAM R/o. 1-2-190, Krishna nagar, Jagtial, T.S have Changed my name as POTHU PRASAD, S/o. LINGAM
NT-319323

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించ